https://epaper.manasamajam.com Contact No. 9989788438, 9505285656

# మన సమాజం

తెలుగు డిజిటల్ దిన పత్రిక

Truth towards the Society

చైర్మెన్ : పార్వతి సురేష్ కుమార్ ఎడిటర్ : పార్వతి రాజేష్ కుమార్

సంపుటి : 02 సంచిక : 67 ఆదివారం 12-07-2026 పేజీలు : 4

రిపోర్టర్స్ కావలెను

మన సమాజం
Truth towards the Society

మన సమాజం తెలుగు డిజిటల్ దినపత్రికలో
నిఖార్సైన జర్నలిస్టుగా నిలబడాలనుకుంటున్నారా?
అన్ని తరహా వార్తలు, కథనాలు ఎలాంటి ఆంక్షలు లేకుండా
రాయాలని కోరుకుంటున్నారా?
తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, మండలాలల్లో
పనిచేసేందుకు విలేఖరులు కావలెను...
మీ కలాలకు పదును పెట్టండి.

సంప్రదించవలసిన నెంబర్లు
9989788438, 9505485656.

## పారే నీటిని ఎత్తిపోయగలిగితే..

# బ్యారేజీలెందుకు?

**మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల గేట్లు మూసి, నీటిని నిల్వ చేస్తేనే ఎత్తిపోతలు సాధ్యం**

**అలా నిల్వ చేస్తే బ్యారేజీలు తెగిపోయే ముప్పు ఉందని ఎన్‌డీఎ?సఏ తేల్చింది**

**అయినా నీటిని ఎత్తిపోయట్లేదంటూ కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుల కిలాడీ కమిటీ రాద్ధాంతం**

**బ్యారేజీలు కొట్టుకుపోయేలా చేయాలనే కుయత్నం.. ఆ గజదొంగల గుంపులో ఈటల చేరారు**

**బ్యారేజీల పునరుద్ధరణ పనులు పూర్తయ్యాకే ఎత్తిపోతలు చేపడతాం: సీఎం రేవంత్‌రెడ్డి**



**హైదరాబాద్, జూలై 11**
ప్రాణహితలో నీరు పారుతున్నా ఎత్తిపోయడం లేదంటూ రాద్ధాంతం చేస్తున్నారని.. పారే నీటిని ఎత్తిపోయగలిగితే బ్యారేజీలు ఎందుకు కట్టారని సీఎం రేవంత్‌రెడ్డి నిలదీశారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల గేట్లు మూసి, నీళ్లు నిల్వ చేస్తే తప్ప నీటిని ఎత్తిపోయలేమని.. అలా నీళ్లు నిల్వ చేస్తే బ్యారేజీలు తెగిపోయే ముప్పు ఉందని జాతీయ ఆనకట్టల భద్రతా సంస్థ (ఎన్‌డీఎస్‌ఏ) తేల్చి చెప్పిందని గుర్తు చేశారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుల కిలాడీ కమిటీ ప్రజలను వంచించి.. బ్యారేజీలు కొట్టుకుపోయేలా చేయాలనే కుయత్నం చేస్తోందని ఆక్షేపించారు. ఎంపీ ఈటల రాజేందర్ కూడా ఆ గజదొంగల గుంపులో చేరారని మండిపడ్డారు. బ్యారేజీల పునరుద్ధరణ ప్రక్రియ చేపట్టామని, ఆ పనులు పూర్తయ్యాకే ఎత్తిపోతలు చేపడతామని స్పష్టం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి శనివారం మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలోని క్యాంపు కార్యాలయం (బోధి)లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. "ప్రాణహితలో నీళ్లు పారినంత మాత్రాన ఎత్తిపోయలేం. పంపుల హెడ్ తగిలే దాకా నీటిని నిల్వ చేయాలి. అంటే మేడిగడ్డ,అన్నారం, సుందిళ్ల బ్యారేజీల గేట్లు మూసి, నీళ్లు నిల్వ చేస్తే తప్ప నీటిని ఎత్తిపోయలేం. ఉదాహరణకు మేడిగడ్డ బ్యారేజీ 89 మీటర్ల ఎత్తులో ఉంది. అక్కడి నుంచి నీటిని అన్నారం బ్యారేజీకి ఎత్తిపోసేందుకు కన్నెపల్లి వద్ద పంపుహౌస్ నిర్మించారు. ఈ పంపుహౌస్ నుంచి నీటిని ఎత్తిపోయాలంటే.. మేడిగడ్డలో

మిగతా 2లో...

## కేంద్ర క్యాబినెట్ ప్రక్షాళన?

**మంత్రుల రాజీనామాలు కోరే అవకాశం**



**న్యూఢిల్లీ, జూలై 11:**
ప్రధాని మోదీ మూడు దేశాల పర్యటన ముగించుకొని శనివారం రాత్రి స్వదేశానికి చేరుకోవటం తో ప్రభుత్వంలో, అధికార బీజేపీలో మార్పులపై మళ్లీ ఊహాగానాలు మొదలయ్యాయి. అయోధ్యలో విరాళాల చోరీ, ఈ20 పెట్రోల్‌పై వివాదం, నీట్ ప్రశ్నపత్రం లీక్ వ్యవహారంలో విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ పర్యావరణవేత్త సోనమ్ వాంగ్‌చుక్ 14 రోజులుగా నిరాహార దీక్ష చేస్తుండటం వంటి పరిణామాల నేపథ్యంలో మోదీ దిద్దుబాటు చర్యలు చేపట్టవచ్చని భావిస్తున్నారు. కేంద్ర మంత్రులందరి నుంచి రాజీనామాలు తీసుకుని, వారిలో తాను కోరు కున్నవారిని కొనసాగిస్తారని.. మిగతావారి స్థానంలో కొత్త వారిని నియమిస్తారని కూడా ప్రచారం జరుగుతోంది. నిర్మలా సీతారామన్, నితిన్ గడ్కరీ, మనోహర్‌లాల్ ఖట్టర్, హరదీపసింగ్ పురి, భూపేంద్ర యాదవ్, ధర్మేంద్ర ప్రధాన్ తదితరులను పదవుల నుంచి తప్పించవచ్చని, దాదాపు అందరి శాఖలు మారతాయని చర్చ జరుగుతోంది. కేంద్ర హోంమంత్రి అమిత్ షాను ఉప ప్రధానిగా ప్రకటించి, ఆయనే తన వారసుడని మోదీ సంకేతాలిచ్చేందుకు కూడా వెనుకాడకపో వచ్చంటున్నారు. ఈ నేపథ్యంలో చాలామంది మంత్రులు తమ శాఖల్లోని పెండింగ్ ఫైళ్లను పరిష్కరిస్తున్నారని, కొద్ది మందికి మాత్రం కీలక నిర్ణయాలు తీసుకోవద్దని ఆదేశాలు అందాయని తెలిసింది.

### ముందుగా వందేమాతరమే ఆలపించాలి

2



### ఖైదీ పరారీ కేసులో జైలు సూపరింటెండెంట్‌పై బదిలీ వేటు..

2




### పోక్సో కేసు పెట్టారని.. ఉన్మాది నరమేధం

**ఆరుగురిని గొంతు కోసి చంపిన కిరాతకుడు**

**మైనర్ బాలిక, ఆమె తల్లి, నానమ్మతోపాటు**


**తన భార్య, ఇద్దరు కుమారుల దారుణ హత్య**

2



## అమెరికాలో భారత సంతతి టెకీ షీతల్ హత్య

**ఇంట్లోనే కాల్చి చంపిన భర్త కిర్క్**



**న్యూఢిల్లీ, జూలై 11:**
అమెరికాలోని జార్జియాలో భారత సంతతి ప్రముఖ టెకీ, గూగుల్‌లో అత్యున్నత స్థానంలో ఉన్న షీతల్(57) దారుణ హత్యకు గురయ్యారు. కాబ్ కౌంటీలోని లారెల్ గ్రీక్ ట్రెయిల్‌లో ఉన్న తన ఇంట్లోనే షీతల్‌ను ఆమె భర్త కిర్క్ బీ విర్జ్షియెన్ గత మంగళవారం రాత్రి 8 గంటల సమయంలో తుపాకీతో కాల్చి చంపాడు. కిర్క్ కాల్పుల్లో వారి కుమారుడు జేసన్ (23) తీవ్రంగా గాయపడ్డాడు. కిర్క్‌ను పోలీసులు అరెస్టు చేశారు. షీతల్ భారత్, ఇంగ్లాండ్, ఘనా దేశాల్లో పెరిగారు. ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లి 1994లో జార్జియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుంచి కంప్యూటర్ సైన్స్‌లో డిగ్రీ పట్టా పొందారు. సాఫ్ట్‌వేర్ రంగంలో ఆమెకు అంతర్జాతీయంగా మంచి గుర్తింపు ఉంది. గత 20 ఏళ్లుగా గూగుల్ సంస్థలో నాయకత్వ హోదాలో ఉన్నారు. షీతల్ పేరుతో రెండు సాఫ్ట్‌వేర్ పేటెంట్లు కూడా ఉన్నాయి.

# వెయ్యి క్షిపణులు గురి పెట్టా!

- నాకు హాని తలపెడితే ఇరాన్ సర్వనాశనమే
- ఇరాన్‌పై ఏడాది పాటు దాడులు చేసేలా
- అమెరికా మిలిటరీ సిద్ధంగా ఉంది: ట్రంప్
- హోర్ముజ్ పూర్తిగా తెరుస్తున్నట్టు 24 గంటల్లో
- అధికారిక ప్రకటన చేయాలని ఇరాన్‌కు స్పష్టీకరణ
- నాన్న మరణానికి ప్రతీకారం తప్పదు: మొజ్తాబా



**వాషింగ్టన్ జూలై 11:**
తనకు ఏదైనా హాని తలపెట్టినా, అలాంటి ప్రయత్నమేదీ చేసినా ఇరాన్ సర్వనాశనం అవుతుందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించారు. ఇరాన్‌వైపు ఇప్పటికే వెయ్యి క్షిపణులు గురిపెట్టి ఉన్నాయని.. ఇంకా వేలకొద్దీ క్షిపణులు కూడా ప్రయోగించేందుకు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. దీనిపై ఆయన ట్రూత్ సోషల్‌లో పలు పోస్టులు పెట్టారు. "నాకేమైనా అయితే ఏం చేయాలన్న దానిపై ముందే ఆదేశాలు ఇచ్చాను. ఇరాన్‌పై ఏడాది పాటు, అవసరమైతే ఇంకా ఎక్కువకాలం దాడులు చేయడానికి అమెరికా మిలిటరీ సర్వ సన్నద్ధతతో ఉంది. ఇరాన్‌లో మిగిలి ఉన్న అన్నింటినీ ధ్వంసం చేస్తుంది.." అని ట్రంప్ పేర్కొన్నారు. మరోవైపు, ఒప్పందంలో కీలకమైన హోర్ముజ్ జలసంధిని పూర్తిగా తెరుస్తున్నట్టు, నౌకలపై దాడులు చేయబోమని హామీ ఇస్తూ 24 గంటల్లో అధికారిక ప్రకటన చేయాలని ఇరాన్‌కు అమెరికా అల్టిమేటం జారీ చేసింది. పాకిస్థాన్, ఖతార్ మధ్యవర్తుల ద్వారా ఇరాన్‌కు ఈ అల్టిమేటం అందినట్టు యాక్సియోస్ వార్తా సంస్థ పేర్కొంది. 24 గంటల్లో దీనిపై ప్రకటన చేయకుంటే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించినట్టు వెల్లడించింది. ఇదిలా ఉండగా, అమెరికా, ఇజ్రాయెల్ దాడుల్లో దెబ్బతిన్న యురేనియం శుద్ధి కేంద్రాలను ఇరాన్ పునర్నిర్మిస్తోందంటూ సీఎన్‌ఎన్ కథనం ప్రచురించింది. దాడుల్లో ఆయా స్థావరాలు దెబ్బతిన్నప్పటి, జూలై తొలివారం నాటి ఉపగ్రహ చిత్రాలను విశ్లేషించి దీనిని గుర్తించినట్టు పేర్కొంది. ఇరాన్ పార్చిన్ మిలిటరీ కాంప్లెక్స్‌లో భాగమైన టలెఘాన్-2 భూగర్భ అణుశుద్ధి కేంద్రం వద్ద నిర్మాణ పనులు జరుగుతున్నాయని పేర్కొంది. కాగా, కాల్పుల విరమణ, అవగాహన ఒప్పందం అమలు విషయంలో ఇరాన్ మాట మీదే నిలబడి ఉందని ఆ దేశ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ పేర్కొన్నారు. కాల్పుల విరమణ ఒప్పందాన్ని అమెరికానే ఉల్లంఘించిందని ఆరోపించారు. అమెరికాతో ఒప్పందానికి సంబంధించిన చర్చల కోసం ఆయన శనివారం ఒమన్‌కు వెళ్లారు. ఇక అమెరికా మళ్లీ ఇరాన్‌పై పూర్తిస్థాయి యుద్ధానికి దిగితే ఎదుర్కొనేందుకు అన్నిరకాలుగా సిద్ధంగా ఉన్నామని ఇరాన్ స్పీకర్ మొహమ్మద్ బఘర్ ఘలీబఫ్ పేర్కొన్నారు.

## టీఎంసీ మరో 12 బ్యాంకు ఖాతాల నిలిపివేత

**కోల్‌కతా, జూలై 11:**
పశ్చిమ బెంగాల్ పోలీసులు టీఎంసీకి చెందిన మరో 12బ్యాంకు ఖాతాలను శుక్రవారం స్తంభింపజేశారు. రూ.440 కోట్లు ఉన్న మూడు హెచ్‌డీఎఫసీ బ్యాంకు ఖాతాలను పాక్షికంగా నిర్వహించేందుకు కోల్‌కతా హైకోర్టు ఆ పార్టీని అనుమతించిన మరుసటి రోజే ఈ ఘటన జరిగింది. ప్రస్తుతం స్తంభింపజేసిన 12 బ్యాంకు ఖాతాలు పలు పబ్లిక్, ప్రైవేటు సెక్టార్ బ్యాంకులకు చెందినవని సీనియర్ బెంగాల్ పోలీసు అధికారులు చెప్పారు. దీంతో మొత్తం రూ.1000 కోట్ల డిపాజిట్లు ఉన్నట్లు ఆరోపణలు ఉన్న 15 బ్యాంకు ఖాతాలను నిలిపివేసినట్లు అయ్యింది. కాగా కోల్‌కతా హైకోర్టు అనుమతించిన మూడు ఖాతాల నిర్వహణకు రిటైర్డ్ జస్టిస్ సుబ్రతాతాలుక్‌దార్‌ని ప్రత్యేక అధికారిగా నియమించింది. పార్టీ రోజు వారి ఖర్చులు, సిబ్బంది జీతాలు, కోర్టు వ్యవహారాల ఖర్చులకు మాత్రమే ప్రత్యేక అధికారి సంతకం చేసిన చెక్కుల ద్వారా ఈ ఖాతాల నుంచి చెల్లించాలి.

## ఈ20 పెట్రోల్‌పై ముందుకే వెళ్తాం: కేంద్రం




**న్యూఢిల్లీ, జూలై 11:** ఇథనాల్ కలిపిన పెట్రోల్‌తో వాహనాలు దెబ్బతింటున్నాయని దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్న వేళ పెట్రోలియం, సహజవాయు శాఖ కీలక ప్రకటన చేసింది. 20% ఇథనాల్ కలిపిన పెట్రోల్(ఈ20) వల్ల వాహనాల మైలేజీ 3-5% వరకు తగ్గుతున్న మాట నిజమేనని అంగీకరిస్తూనే.. ఈ20 పెట్రోల్ ఉత్పత్తిపై వెనక్కు తగ్గేది లేదని స్పష్టంచేసింది. పెట్రోల్‌లో ఇథనాల్ కలపాలన్న నిర్ణయం హడావిడిగా తీసుకున్నది కాదని.. 2001 నుంచే ఈ పథకం అమలులో ఉందని తెలిపింది. దేశంలో ఇథనాల్ ఉత్పత్తి ఆశించిన స్థాయిలో లేకపోవటంతో ఇంతకాలం ఇది వేగంగా ముందుకు సాగలేదని శుక్రవారం రాత్రి ఒక ప్రకటనలో పేర్కొంది. 'ఇథనాల్ పరిశ్రమకు కొన్నేళ్లుగా ప్రభుత్వ రంగ జాతీయ బ్యాంకులు ఏటా రూ.1 లక్ష కోట్ల వరకు రుణాలు ఇచ్చాయి. దేశవ్యాప్తంగా భారీగా మౌలిక వసతుల కల్పన కూడా జరిగింది. ఇప్పుడు ఇథనాల్ ఉత్పత్తి దేశంలో పూర్తిస్థాయిలో మొదలైంది. ఈ సమయంలో పెట్రోల్‌లో ఇథనాల్‌ను కలిపే పథకాన్ని రద్దుచేస్తే ఆ పెట్టుబడులన్నీ ఏం కావాలి? ఆ పరిశ్రమలో పెట్టుబడి పెట్టిన కంపెనీలు, రైతులు తీవ్రంగా నష్టపోతారు. ఈ20 పెట్రోల్‌తో 5 శాతం వరకు మైలేజీ తగ్గటం నిజమే అయినా.. ఇతర ప్రయోజనాలతో పోల్చితే అదేమంత పెద్ద నష్టం కాదు. ఈ 20 పెట్రోల్‌తో వాహనాల ఇంజన్లు దెబ్బతింటాయన్నది నిజం కాదు. అందువల్ల ఈ విషయంలో ముందుకే వెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించింది' అని పేర్కొంది.

## ఐఎన్‌ఎస్ మహేంద్రగిరి జాతికి అంకితం

**ఏఐ వచ్చినా సైనిక శక్తితోనే విజయాలు: రాజ్‌నాథ్‌సింగ్**



**విశాఖపట్నం, జూలై 11**
రాబోయే కాలంలో ఏఐతో యుద్ధాలు చేసినా సుశిక్షితులైన సైనికుల పోరాటంతోనే విజయాలు లభిస్తాయని, అధునాతన టెక్నాలజీని సమన్వయం చేయడం సంప్రదాయ సైనిక వ్యవస్థలతోనే సాధ్యమని రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. ముంబైలోని మజగావ్ డాక్‌యార్డులో నిర్మించిన స్టెల్త్ ఫ్రిగేట్ 'ఐఎన్‌ఎస్ మహేంద్రగిరి'ని విశాఖపట్నంలోని తూర్పు నౌకాదళంలో శనివారం ఆయన ప్రారంభించి జాతికి అంకితం చేశారు. ఐఎన్‌ఎస్ మహేంద్రగిరిని ఆత్మనిర్భర్ భారత్ కింద 75% స్వదేశీ పరిజ్ఞానంతో తయారుచేశారు.

# పోక్సో కేసు పెట్టారని.. ఉన్మాది నరమేధం

**ఆరుగురిని గొంతు కోసి చంపిన కిరాతకుడు**
**మైనర్ బాలిక, ఆమె తల్లి, నానమ్మతోపాటు**
**తన భార్య, ఇద్దరు కుమారుల దారుణ హత్య**
**పెళ్లయి.. పిల్లలుండి.. మైనర్ బాలికపై కన్ను**
**వేధింపులపై కేసు పెట్టిన బాలిక కుటుంబం**
**అరెస్టు కాకుండానే బెయిల్ తెచ్చుకున్న నిందితుడు**
**శుక్రవారం అర్ధరాత్రి ఆరుగురిని హత్యచేసి పరారీ**
**తండ్రికి ఫోన్ చేసి హత్యల విషయం వెల్లడి**
**అర్ధరాత్రి వరుస హత్యలతో ఉలిక్కిపడ్డ షాబాద్**
**హత్యలకు ముందు బాధిత కుటుంబానికి బెదిరింపులు**
**పోలీసుల నిర్లక్ష్యం వల్లే ఘటన.. స్థానికుల ఆందోళన**
**బాధిత కుటుంబానికి రూ.5 లక్షల పరిహారం: కలెక్టర్**
**ఎస్సై సస్పెన్షన్.. సీఐపై శాఖాపరమైన చర్యలు**
**నిందితుడి ఆచూకీ చెబితే రూ.2 లక్షల బహుమానం**





రంగారెడ్డి :
రంగారెడ్డి జిల్లా షాబాద్‌లో అత్యంత దారుణం చోటుచేసుకుంది. మైనర్ బాలికను వేధించినందుకు పోక్సో కేసు పెట్టారని కక్షగట్టిన ఓ ఉన్మాది కిరాతకానికి పాల్పడ్డాడు. అర్ధరాత్రి ఇళ్లలోకి చొరబడి ఆరుగురిని దారుణంగా హత్య చేశాడు. మైనర్ బాలిక, ఆమె తల్లి, నానమ్మతోపాటు ప్రేమించి పెళ్లి చేసుకున్న తన భార్యను, ముక్కుపచ్చలారని ఇద్దరు పసిపిల్లలను గొంతుకోసి చంపాడు. శుక్రవారం అర్ధరాత్రి జరిగిన ఈ నరమేధం రాష్ట్రంలో తీవ్ర సంచలనం రేకెత్తించింది. ఈ ఘటనలో పోలీసుల నిర్లక్ష్యం కూడా ఉండడంతో ప్రజాగ్రహం పెల్లుబికింది. నిందితుడు పార్వతి రాజ్‌కుమార్ (35) చేతిలో బలైన వారిలో మైనర్ బాలిక(17), ఆమె తల్లి చిట్యాల లక్ష్మి(45), బాలిక నానమ్మ చిట్యాల రుక్కమ్మ(65)తోపాటు అతని భార్య సరిత(30), కుమారులు పరీక్షిత్(4), దైవీక్షిత్(2) ఉన్నారు. షాబాద్ మండలం దైవాలగూడకు చెందిన రాజ్‌కుమార్ 2018లో సరితను ప్రేమవివాహం చేసుకున్నాడు. వీరి పెళ్లికి ఇరువైపు కుటుంబాల పెద్దలు అంగీకరించకపోవడంతో షాబాద్ మండల కేంద్రంలో ఇంటిని కొనుగోలు చేసి అక్కడే నివాసం ఉంటున్నారు. అతనికి 8 ఎకరాల భూమి ఉండగా.. జల్సాలకు అలవాటుపడ్డ రాజ్‌కుమార్ కొంత భూమిని అమ్మేశాడు. ఈ క్రమంలో షాబాద్‌లో తన ఇంటి సమీపంలో ఉన్న ఓ బాలికపై కన్నేశాడు. ఆమెను ప్రేమిస్తున్నానంటూ వెంటపడ్డాడు. ఈ విషయం తెలిసిన బాలిక తల్లితండ్రులు రాజ్‌కుమార్‌ను హెచ్చరించారు. శంషాబాద్‌లో ఇంటర్మీడియట్ చదువుతున్న బాలికను క్లాసులు మాన్పించారు. కేవలం పరీక్షలు రాసేందుకు వారు వెంట ఉండి తీసుకువెళ్లారు. పరీక్ష రాసేందుకు వెళ్లిన సమయంలో శంషాబాద్‌లో కాలేజీ నుంచి వస్తున్న బాలిక వెంటపడి బలవంతంగా ఆమెను కారులో ఎక్కించుకునేందుకుయత్నించాడు. బాలిక తల్లి అతణ్ని అడ్డుకొని కూతురిని కాపాడుకుంది. అనంతరం షాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఆమె కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు రాజ్‌కుమార్‌పై మే 16న పోక్సో కేసు నమోదు చేశారు. అయితే అన్నీ బెయిలబుల్ సెక్షన్లు కావడంతో.. అప్పటినుంచి తప్పించుకు తిరిగిన రాజ్‌కుమార్ ఇటీవలే ఎల్బీనగర్‌లోని స్పెషల్ సెషన్స్ జడ్జి పోక్సో కోర్టు నుంచి ముందస్తు బెయిల్ పొందాడు. అనంతరం.. తనపై కేసు పెట్టారన్న కసితో శు క్రవారం రాత్రి 11 గంటల సమయంలో బాలిక ఇంట్లోకి చొరబడి ఆమె తల్లి లక్ష్మిని, నానమ్మ రుక్కమ్మను కత్తితో గొంతుకోసి కిరాతకంగా హతమార్చాడు. వికలాంగురాలైన బాలిక అక్క మేఘన(19) కూడా ఇంట్లోనే ఉండగా.. ఆమెను మాత్రం చంపకుండా వదిలేశాడు. అనంతరం బాలికను బలవంతంగా లాక్కెళ్లి తన కారులో ఎక్కించుకున్నాడు. షాబాద్‌కు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న తన స్వగ్రామమైన దైవాలగూడ సమీపంలోని చెరువు వద్దకు తీసుకువెళ్లి దారుణంగా హత్య చేశారు.

**పిల్లలను, భార్యను కూడా..**

బాలిక హత్య తరువాత అక్కడి నుంచి రాజ్‌కుమార్ తన ఇంటికి చేరుకుని.. నిద్రిస్తున్న తన భార్యను లేపాడు. తన కుమారులు పరిక్షిత్, దైవిక్షిత్‌లను కత్తితో పొడిచి చంపడానికి యత్నిస్తుండగా భార్య అడ్డుపడింది. దీంతో కత్తితో ఆమె కడుపులో పొడిచి చంపాడు. అనంతరం ఇద్దరు పిల్లలను హత్య చేశాడు. ఆ తర్వాత తన తల్లితండ్రులకు ఫోన్ చేసి.. ఆరుగురిని చంపిన విషయం చెప్పాడు. తాను కూడా ఆత్మహత్య చేసుకుంటానని చెప్పి షాబాద్ నుంచి పరారయ్యాడు. ఈ విషయాన్ని రాజ్‌కుమార్ తండ్రి పోలీసులకు చెప్పడంతో వారు వెంటనే ఘటనాస్థలానికి చేరుకున్నారు. శనివారం తెల్లవారుజామునే మృతదేహాలను తరలించారు. దీనిపై బాధిత బంధువులు ఆగ్ర హం వ్యక్తం చేశారు. తమకు సమాచారం ఇవ్వకుండానే హడావిడిగా మృతదేహాలను ఎలా తరలిస్తారని పోలీసులను ప్రశ్నించారు.

**బాధిత కుటుంబానికి బెదిరింపులు..**

పోక్సో కేసులో బెయిల్ రాకముందు, వచ్చిన తరువాత కూడా రాజ్‌కుమార్ బాలిక కుటుంబాన్ని బెదిరిస్తూనే ఉన్నాడు. ఇటీవల బాలిక తండ్రి మరణించగా, “అతడు గుండెపోటుతో చనిపోలేదు. మీ అయ్యను కూడా నేనే చంపాను. మీకూ అదే గతి పడుతుంది” అని రాజ్‌కుమార్ హెచ్చరించడంతో బాలిక తల్లి, మేనమామ ఈ విషయాన్ని పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు. అయితే పోలీసులు అలసత్వం వహించారని, అతను ఎక్కడ ఉన్నాడో చెబితే తాము వచ్చి పట్టుకుంటామని తాపీగా చెప్పారని బాలిక బంధువులు, స్థానికులు తెలిపారు. ఆ సమయంలో పోలీసులు స్పందించి ఉంటే ఈ ఘోరం జరిగేది కాదన్నారు. బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలంటూ వారి బంధువులు, స్థానికులు, రాజకీయ పార్టీల నాయకులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. పోలీసుల నిర్లక్ష్యం వల్లే ఈ ఘోరం జరిగిందంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. పోలీస్‌స్టేషన్ ఎదుట 5 గంటలపాటు బైఠాయించారు. వారి ఆందోళనకు బీఆర్ఎస్, ఇతర సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. కాగా, బాధిత కుటుంబాల బంధువులను పరామర్శించడానికి వచ్చిన చేవేళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యపై ఆందోళనకారులు దాడికి యత్నించారు. పోలీసులు వారిని అడ్డగించి ఎమ్మెల్యేను పంపించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ బాధితుల కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. కాగా, రాజ్‌కుమార్ నందిగామ వరకు కారులో వెళ్లి అక్కడ నుంచి పరారయ్యాడు. పోలీసులు కారును స్వాధీనం చేసుకుని, దర్యాప్తును వేగవంతం చేశారు. ప్రత్యేక బృందాలు అతడి కోసం గాలిస్తున్నాయి.రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం వల్లే షాబాద్‌లో ఆరు హత్యలు జరిగాయని, ఇందుకు ప్రభుత్వమే భాద్యత వహించాలని మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితారెడ్డి అన్నారు. శనివారం బాధితులను పరామర్శించేందుకు వెళ్తుతుండగా ఆమెతోపాటు బీఆర్ఎస్ నేతలు సత్యవతి రాథోడ్, పద్మా దేవేందర్‌రెడ్డి, పట్నం నరేందర్‌రెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌లను పోలీస్‌లు అరెస్టు చేశారు.

# పారే నీటిని ఎత్తిపోయగలిగితే..

(మొదటిపేజీ తరువాయి)

93.5 మీటర్ల మేర నీటి నిల్వ ఉండాలి. అంటే కనీసం ఐదారు టీఎంసీల నీటిని నిల్వ చేస్తేనే ఎత్తిపోయడం సాధ్యం. పైన ఉన్న అన్నారం, సుందిళ్ల దగ్గరా ఇదే పరిస్థితి. వరుసగా ఒకదాని నుంచి మరో దానికి నీటిని ఎత్తిపోస్తే తప్ప ఎల్లంపల్లికి చేరవు. కానీ మూడు బ్యారేజీలు కూడా నీటి నిల్వకు పనికిరావని, నిల్వ చేస్తే ముప్పు తప్పదని ఎన్డీఎస్ఏ పదిసార్లు చెప్పింది. అంతేకాదు బ్యారేజీల గేట్లు మూ యకుండా పంప్‌చేస్తే.. ఆ నీరు ఎల్లంపల్లికి వెళ్లదు. తిరిగి వెనక్కే వస్తుంది” అని రేవంత్ స్పష్టం చేశారు. కానీ కన్నెపల్లి పంపులు నడపాలని.. అన్నారం, సుం దిళ్ల నింపాలని బీఆర్ఎస్ నేతలు కనీస బుద్ధిజ్ఞానం లేకుండా వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు.

**కిలాడీ కమిటీలోకి ఈటల రాజేందర్..**

తమ ముందు ఇప్పుడు రెండు కమిటీల నివేదికలు ఉన్నాయని.. ఒకటి ఎన్డీఎస్ఏ కమిటీ అయితే, మరొకటి కిలాడీ కమిటీదని రేవంత్ ఎద్దేవా చేశారు. కిలాడీ కమిటీకి చైర్మన్ కేసీఆర్, సభ్యులు కేటీఆర్, హరీశ్‌రావు, ఈటల రాజేందర్ అని విమర్శిం చారు. తాము ఏ కమిటీ చెప్పింది వినాలని ప్రశ్నించారు. “ఈటల రాజేందర్ పాత సోపతి వైపు మాట్లాడారు. రాజేందర్ అంటే గౌరవమే. కానీ ఆయన మాటలను గౌరవించే పరిస్థితి లేదు. ఆయనకు కొన్ని విజ్ఞప్తులు చేస్తున్నాను. ఒకటి కేంద్ర జలశక్తి శాఖ దగ్గరకు వెళ్లి, ఎన్డీఎస్ఏ చైర్మన్‌ను పిలిపించి కన్నెపల్లి వద్ద నీళ్లు ఎత్తిపోయాలని చెప్పాలి. ఎన్డీఎస్ఏ ఆ పనికి ఒప్పుకొంటే మేం పూర్తిగా సహకరిస్తాం. మూడు బ్యారేజీల కాంట్రాక్ట్ హరీశ్‌రావుకే ఇస్తాం.బినామీ కాంట్రాక్టర్లను పెట్టుకున్న హరీశ్‌రావు ఈసారి నేరుగా కాంట్రాక్టర్ కావొచ్చు. ఇక కాళేశ్వరం అవినీతి కేసును సీబీఐకు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం 2025 సెప్టెంబరు 1న జీవో ఇచ్చింది. కానీ చీకటి ఒప్పందం ఆ వి చారణను అడ్డుకుంటోంది? ఇప్పటికైనా సీబీఐ విచారణ చేసేలా ఈటల ప్రయత్నం చేయాలి. ఈటలకు మరో సూచన ఏంటంటే.. కేటీఆర్, హరీశ్‌రావు గజదొంగలు. ఆ దొంగల బ్యాచ్‌లో చేరొద్దు” అని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఇక కాళేశ్వరం అవినీతిలో భాగస్వాములైన తెలంగాణరిటైర్డ్ ఇంజ నీర్లకమిటీ కూడా తప్పుడు ప్రకటనలు చేస్తోందని మండిపడ్డారు.మూడు బ్యారేజీలను సమగ్రంగా పునరుద్ధరించాకే నీటి నిల్వ చేయాలని ఎన్డీఎస్ఏ తేల్చిచెప్పిందని సీఎం రేవంత్ గుర్తు చేశారు. అన్నిరకాల పరీక్షలు చేసి, పునరుద్ధరణ కోసం పక్కా డిజైన్లు రూపొందించి, వాటిని ఎన్డీఎస్ఏ, సీడబ్ల్యూసీ (కేంద్ర జలసంఘం)తో మదింపు చేశాక పునరుద్ధరణ పనులు చేపట్టాలని స్పష్టం చేసిందని వివరించారు. “మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణ చర్యల కోసం కేంద్ర ప్రభుత్వం ఇటీవలే ప్రత్యేక సాంకేతిక పర్యవేక్షణ కమిటీ ఏర్పాటుచేసింది. మూడు బ్యారేజీల వద్ద నిర్మాణ లోపాలు ఉన్నాయని కూడా స్పష్టం చేసింది. మూడు బ్యారేజీల డిజైన్, పునరుద్ధరణ ప్రతిపాదనలకు సాంకేతిక సలహాలు ఇవ్వడంతో పాటు నిర్మాణ పనులు, నాణ్యత నియంత్రణ, ఇతర మార్పులు ఏమైనా చేస్తే ఈ కమిటీకి తప్పనిసరిగా తెలియచేయాలని చెప్పింది. సీడబ్ల్యూసీ, ఎన్డీఎ?సఏ కమిటీల నివేదికలకు అనుగుణంగా బ్యారేజీల పునరుద్ధరణ చేపడతాం” అని రేవంత్ రెడ్డి చెప్పారు. ప్రాణహిత-చేవెళ్ల పథకంలో తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణం పూర్తయితే.. సుందిళ్ల బ్యారేజీని మరమ్మతులు చేసి, ఉపయోగిస్తామన్నారు. తుమ్మిడిహెట్టి నుంచి సుందిళ్లకు తరలించి, అక్కడి నుంచి ఎల్లంపల్లికి తరలించాలా? నేరుగా తుమ్మిడిహెట్టి నుంచి ఎల్లంపల్లికి తరలించాలా అన్న దానిపై నిర్ణయం తీసుకుంటామని ఆయన తెలిపారు.

**అన్నం తినేవాడు మాట్లాడే మాటలేనా?**

‘గురు దక్షిణ కోసం నీటిని వదిలిండు. పట్టిసీమ కోసం నీటిని వదులుతున్నారు’ అంటూ హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలపై సీఎం రేవంత్ తీవ్రంగా మండిపడ్డారు. 2015లోనే పట్టిసీమ చేపట్టి నిర్మించారని, ఆ సమయంలో ఆపకుండా హరీశ్‌రావు, ఆయన మామ గాడిదలు కాశారా అని నిలదీశారు. తెలంగాణ వాదుల ముసుగులో బీజేపీ, బీఆర్ఎస్ కలిసి ప్రభుత్వాన్ని దోషిగా నిలబెట్టాలని కుట్రలు చేస్తున్నాయని మండిపడ్డారు. “బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడు.. కేసీఆర్ లక్కీ నంబర్ 6 ప్రకారం సిక్స్ పర్సెంట్, హరీశ్‌రావు లక్కీ నంబర్ 3 ప్రకారం మూడు పర్సంట్, బావకు మూడు ఇస్తే.. నాకు 1 పర్సంట్ అని కేటీఆర్ వసూలు చేశారు. మొత్తంగా 10్ల కమీషన్లు వసూలు చేశారు. ఇప్పుడు హరీశ్ కూడా పాత కమీషన్లు రాబట్టుకోవడానికే తనకు నీటిపారుదలశాఖ ఇవ్వాలంటున్నారు” అని రేవంత్ పేర్కొన్నారు. తెలంగాణ ఉ ద్యమ సమయంలో నారాయణ, చైతన్య సంస్థలు తెలంగాణ ప్రజల రక్తం పీలుస్తున్నాయని హరీశ్ అన్నారని.. ఇప్పుడదే ఆంధ్రా విద్యాసంస్థలను బ్లాక్ మెయిల్ చేసి పాలు అమ్ముకుంటున్నారని ఆరోపించారు.

**బ్యారేజీలను పునరుద్ధరించి, వినియోగంలోకి తెస్తాం: ఉత్తమ్**

బ్యారేజీలపై బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి ఉత్తమ్ మండిపడ్డారు. ఎన్డీఎ?సఏ నివేదిక ప్రకారం అన్నారం, సుందిళ్ల పునాదులు కూడా సరిగ్గా లేవని చెప్పారు. ఆ బ్యారేజీలను మళ్లీ వినియోగించాలనేదే తమ ప్రయత్నమని.. అందుకోసం జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మంచి ఏజెన్సీలను నియమించామని వివరించారు. జూలైలో పరీక్షలు పూర్తవుతాయని.. తర్వాత డిజైన్లు సిద్ధం చేసి పునరుద్ధరణ చేపడతామని తెలిపారు.

# ముందుగా వందేమాతరమే ఆలపించాలి



న్యూఢిల్లీ, జూలై 11:
జాతీయ గేయం, జాతీయ గీతం, రాష్ట్ర గీతాలు ఆలపించడంపై కేంద్ర ప్రభుత్వం తాజా మార్గదర్శ కాలు జారీ చేసింది. రాష్ట్రాలకు రాష్ట్ర గీతాలు ఉన్నా ముందుగా జాతీయ గేయం వందేమాతరం ఆలపించాలని స్పష్టం చేసింది. ఆ తర్వాత జాతీయ గీతం జనగణమన, అనంతరం రాష్ట్ర గీతం ఆలపించాలని తెలిపింది. ఈ క్రమాన్ని అన్ని ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో పాటించాలని సూచించింది. ఈ మేరకు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు, కేంద్ర ప్రభుత్వ శాఖలకు మార్గదర్శకాలను పంపింది. తమిళనాడులో ఇటీవల కొత్త ప్రభుత్వ ప్రమాణ స్వీకారం సమయంలో రాష్ట్ర గీతాన్ని చివర్లో పాడటంపై రాజకీయ దుమారం రేగడంతో కేంద్రం తాజా మార్గదర్శకాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. 3 నిమిషాల 10 సెకండ్ల నిడివి గల 6చరణాల వందేమాతరం పాడే సమయంలో గౌరవంగా నిలబడాలని తెలిపింది.

# ఖైదీ పరారీ కేసులో జైలు సూపరింటెండెంట్‌పై బదిలీ వేటు




హైదరాబాద్, జూలై 11
మహబూబ్‌నగర్ జిల్లా జైలు నుంచి ఓ ఖైదీ పరారైన ఘటనలో విధుల్లో నిర్లక్ష్యం వహించిన సూపరింటెండెంట్‌పై ఉన్నతాధికారులు బదిలీ వేటు వేశారు.డీజీ సౌమ్యా మిశ్రా ఆదేశాల మేరకు డీఐజీ శ్రీనివాస్ ఖైదీ పరారీపై సమగ్ర విచారణ జరిపారు. ఖైదీ పారిపోవడానికి జైలు సూపరింటెండెంట్ శశికాంత్ నిర్లక్ష్యమే ప్రధాన కారణంగా గుర్తించారు. దీంతో శశికాంత్‌ను చంచల్‌గూడ కేంద్ర కారాగారానికి బదిలీ చేశారు. ఆయన స్థానంలో చంచల్‌గూడ జైలు నుంచి కాళీదాసును నియమిస్తూ డీజీ ఆదేశాలు జారీ చేశారు. ఈ ఘటనలో ఇద్దరు వార్డెన్లను సస్పెండ్ చేసిన ఉన్నతాధికారులు మరికొందరికి చార్జ్ మెమోలు ఇచ్చారు. వనపర్తి జిల్లా అమరచింత మండలం నందిమల్ల గ్రామానికి చెందిన కిశోర్ కుమార్ రెడ్డి సమీప బంధువైన బాలికను ప్రేమ వివాహం చేసుకున్నాడు. తమ కూతురు మైనర్ అని తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కిశోర్‌పై పోక్సో కేసు నమోదు చేశారు. కోర్టులో అతడిని హాజరుపరిచి జూన్ 12న జైలుకు తరలించారు. కిషోర్ ఈ నెల 6న జైలు గోడ దూకి పారిపోయాడు.

# పీఎఫ్ ట్రస్ట్‌లకు ‘క్షమాభిక్ష’

**క్రమబద్ధీకరణకు 6నెలలపాటు అవకాశం**

హైదరాబాద్ సిటీ, జూలై 11




దేశవ్యాప్తంగా పీఎఫ్ ట్రస్ట్‌లను నిర్వహిస్తున్న సంస్థలు తమ పాత తప్పులను క్రమబద్ధీకరించుకునేందుకు కేంద్ర ప్రభుత్వం చక్కని అవకాశం కల్పించింది. ఆదాయపన్ను చట్టం, 1961 కింద గుర్తింపు పొంది, భవిష్యనిధి ట్రస్ట్‌లను నడిపిస్తున్న సంస్థలకు ఈ వెసులుబాటు ఉంటుంది. ఇందుకోసం ‘ఆమ్నెస్టీ స్కీమ్’ను (క్షమాభిక్ష పథకం) ప్రకటించింది. దీనికింద దరఖాస్తు చేసుకునే సంస్థలకు పాత పెండింగ్ కేసులు, జరిమానాల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఉద్యోగుల భవిష్యనిధి చట్టం, 1952లోని సెక్షన్ 17కింద మినహాయింపు పొందిన ప్రావిడెంట్ ట్రస్ట్‌లకే ‘ఆదాయపన్ను చట్టం, 2025’ కింద గుర్తింపు పొందే అవకాశం ఉంటుందని ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ విడుదల చేసిన ప్రకటన పేర్కొంది. గత నెల 29న ఈ పథకాన్ని నోటిఫై చేయగా, అక్కడి నుంచి ఆరు నెలల పాటు అమల్లో ఉంటుంది. ట్రస్ట్ ప్రారంభించిన నాటి నుంచి కటాఫ్ తేదీ వరకు పాత నిల్వలకు ఈ పథకం కింద క్రమబద్ధీకరణ పొందొచ్చు. సామాజిక భద్రతా కోడ్, 2020 కింద కనీస ఉద్యోగుల సంఖ్య, నిధుల పరిమాణానికి సైతం ఉపశమనం లభిస్తుంది. నిబంధనల ప్రకారం సభ్యుల ఖాతాల్లో భవిష్య నిధిని, వడ్డీని జమ చేసినట్టయితే.. గతంలో జారీ చేసిన బకాయిలు, నష్టపరిహారం, వడ్డీ చెల్లింపులకు సంబంధించి అపరిష్కృతంగా ఉన్న ఆదేశాలన్నీ రద్దు అవుతాయి. అర్హత కలిగిన సంస్థలు ఈపీఎఫ్ ప్రాంతీయ కార్యాలయానికి ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. లేదా తీఎ.వఇవఎజ్ఞఅశీఅఏవజూటఱఅస-ఋ.స్త్రశీజ.ఱఅ కు సైతం ఆసక్తి తెలియజేయొచ్చని ఈపీఎ?ఫవో ప్రకటించింది.

### "సర్" కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు

# సమన్వయంతో విజయవంతం చేయాలి

**బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్**





**కుత్బుల్లాపూర్ జులై 11**

129 - సూరారం డివిజన్ టీఎస్ఐఐసీ కాలనీ మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ నందు శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమంపై బీఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే శ్రీ కేపీ. వివేకానంద్ అధికారులు, బిఎల్ఓ, బిఎల్ఏ లతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకా నంద్ మాట్లాడుతూ, ఓటరు జాబితా ప్రజాస్వామ్యానికి పునాది అని, ప్రతి అర్హులైన పౌరుడి పేరు ఓటరు జాబితాలో నమోదు కావడం, అనర్హుల పేర్లు తొలగించడం, మార్పులు-చేర్పులు పారదర్శకంగా నిర్వహించడం ఎన్నికల సంఘం బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులుగా ూ×= పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం, ప్రతి అర్హుడైన ఓటరు నమోదు అయ్యేలా చూడడం మనందరి బాధ్యత అని అన్నారు. బూత్ స్థాయి అధికారులు (బి ఎల్ ఓ)లు, ఎన్నికల సిబ్బంది, బిఎల్ఏ లు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండి, ఎటువంటి ఇబ్బందులు లేకుండా దరఖాస్తులను స్వీకరించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. నియోజకవర్గంలోని అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి సర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ముఖ్యంగా యువ ఓటర్లు, మహిళలు, కొత్తగా 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న అర్హులైన వారందరూ తప్పనిసరిగా తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని, ఇప్పటికే నమోదైన వారు తమ వివరాలను ఒకసారి పరిశీలించి అవసరమైతే సవరణలు చేయించు కోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాన్ని రాజకీయాలకు అతీతంగా, పూర్తిగా ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించే విధంగా నిర్వహించి ప్రతి అర్హుడికి ఓటు హక్కు అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు బిఎల్ఎ, బిఎల్ఓ, సంక్షేమ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాచుపల్లి లో బీజేపీ ఆధ్వర్యంలో 'సర్' హెల్ప్ డెస్క్ ఏర్పాటు

**బాచుపల్లి జులై 11**

మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు ఆధ్వర్యంలో బాచుపల్లి హరితవనం కాలనీ గణేష్ మండపం నందు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేశారు ఓటర్లు 8686029999/9000744711నంబర్లకు కాల్ చేసి ఈ క్రింద సర్వీసులను పొందవచ్చు

1. ఇప్పటివరకు ఫారం తీసుకొని వాళ్లు ఫారం ఇవ్వడం
2. ఏనుమరేషన్ ఫారం పూర్తి చేయుటకు సహకరించడం
3. పూర్తిచేసిన ఫారం ను బిఎల్ఓ కి అందజేయడం

బాచుపల్లి (274) డివిజన్ ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించు కోవలిసిందిగా వారు కోరారు.




# నోబెల్ అడిగితే ఇస్తారా...

**న్యూఢిల్లీ,**



నోబెల్ శాంతి బహుమతికి తన కంటే అర్హుడు లేడని పదే పదే నోబెల్ కమిటీకి సంకేతాలు పంపి.. పాకిస్తాన్ లాంటి దేశాలతో నామినేట్ చేయించుకున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు షాక్ తగిలింది. ఆయనకు శాంతి బహుమతి దక్కలేదు. ఎనిమిది యుద్ధాలు ఆపానని చెప్పడమే కాదు చాలా దేశాల నుంచి తన పేరు నామినేట్ చేయించుకున్నారు. చివరికి ఒక రోజు ముందుగా ఇజ్రాయెల్, గాజా శాంతి ఒప్పందం చేయించారు. కానీ ఆయన పేరునుపట్టించుకోలేదు.

నోబెల్ శాంతి బహుమతి కావాలి అని చిన్నపిల్లాడు మారం చేసినట్లుగా మారం చేశారు ట్రంప్. ఎక్కడ యుద్ధం జరిగినా తానే ఆపానని ప్రకటించుకుంటూ వచ్చారు. ఆయన జనవరిలో అధ్యక్ష బాధ్యతలు చేపడితే.. ఆరు నెలలు తిరిగే సరికి ఎనిమిది యుద్ధాలు వచ్చాయి. ఎనిమిందింటిని ఆపేశారు. ఇది ఆయన చెప్పుకున్నదే. కానీ ఎవరూ తమ మధ్య యుద్ధంలో ట్రంప్ జోక్యం చేసుకున్నారని .. ఆపేశారని చెప్పలేదు. చివరికి పాక్ కూడా చెప్పలేదు. కానీ పాక్ ఆయనను నోబెల్ కు సిఫారసు చేసింది. ఆ దేశానికి అది తప్పదు. కానీ ట్రంప్ నకు అర్థం అయినా అర్థం కానిట్లుగా వ్యవహరించారు ఎందుకంటే ఎమోషనల్ బ్లాక్ మెయిలింగ్ కు అయినా నోబెల్ కమిటీ లొంగుతుందనే. శాంతి బహుమతి అంటే దానికో విశేషమైన అర్థం ఉంది. ట్రంప్ అమెరికా అధ్యక్షుడు అయినప్పటి నుండి అశాంతి సృష్టిస్తూనే ఉన్నారు. అత్యంత స్వార్థపూరితమైన విధానాలతో ప్రపంచంలోని అనేక దేశాలను ఇబ్బంది పెడుతున్నారు. సొంత ప్రజల జీవన ప్రమాణాల్ని తగ్గించేశారు. ఆయన దెబ్బకు అమెరికా ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు. ఇతర దేశాలతో ఆయన దురుసుగా ప్రవర్తిస్తున్నారు. కెనడాని కలుపుకుంటానని.. పనామా కాలువను లాగేసుకుంటానని చెబుతూంటారు. హమాస్ ను బెదిరించి సంతకం చేయించారు కానీ.. అలా చేయడం వల్ల సమస్య పరిష్కారం కాదని ఆయన గుర్తించడం లేదు. మొత్తంగా ట్రంప్ వల్ల శాంతి ఏమీ లేకపోగా.. ఎక్కువగా అశాంతి ఏర్పడుతోందని ఎక్కువ మంది నమ్ముతున్నారు.

ట్రంప్ ఇప్పుడు ఏం చేస్తారనేది అందరిలో వస్తున్న ఆలోచన. ఎందుకంటే ఆయన ప్రతీకార మనస్థత్వంలో ఉండే అధ్యక్షుడు. నార్వేపై సుంకాలు విధిస్తారా అన్న చర్చలు వస్తున్నాయి. అలాగే ఎదురుదాడి చేస్తారని .. నోబెల్ విలువను తగ్గించేలా మాట్లాడతారని అందరికీ తెలుసు . అయితే ట్రంప్ నకు ఇప్పుడు రాకపోతే ఇంకెప్పుడు నోబెల్ శాంతి బహుమతి రాదని కాదు. ఆయన పాలనలో నిజంగా శాంతి ఏర్పడిందని భావిస్తే.. వచ్చే ఏడాది లేకపోతే .. ఆ తర్వాత అయినా నోబెల్ కమిటీ గుర్తిస్తుంది. అలా కాకుండా అశాంతితో రగిలిపోతే ఎప్పటికీ చాన్స్ ఉండకపోవచ్చు.

# ఇప్పటికీ అందని స్వాతంత్ర్య ఫలాలు

భారత దేశం స్వాతంత్ర్యం సాధించుకొని నేడు 79 సంవత్సరాలు కావస్తున్నా స్వాతంత్ర్య ఫలాలు దేశంలోని ప్రతి పౌరుడికీ సమానంగా లభించకపోవడం మూలంగా స్వాతంత్ర్యానికి అర్థం లేకుండాపోయింది. నాటి స్వాతంత్ర్య పోరాటంలో ఎందరో మహానుభావులు తమ జీవితాలను త్యాగం చేసి, దేశ ప్రజలు స్వదేశంలో స్వపరిపాలలో స్వేచ్ఛ, సమానత్వ సోదరభావ ప్రజాస్వామ్య గణతంత్ర విలువలతో బతకాలని నాడు

బ్రిటిష్ పాలకులతో అలుపెరగని పోరాటం చేసి స్వాతంత్ర్యం సాధించి పెడితే, నేడు భారత దేశానికి స్వాతంత్ర్య, గణతంత్రం సాధించుకున్నప్పటికీ అనుకున్న విధంగా సంపూర్ణమైన ప్రగతిని సాధించకపోవడానికి అనేక కారణాలు ఉన్నాయి. అందులో ప్రధానమైనది బ్రిటిష్ పాలకులనుండి విముక్తిఅయి దేశంలో ఉన్న కుల, మతాలకతీతంగా పాలన వ్యవస్థలో సామాజిక న్యాయం లేకపోవడం మూలంగానే నేడు స్వాతంత్ర్య, గణతంత్ర ఫలాలు అన్ని సామాజిక వర్గాలకు సమన్యాయంగా దక్కలేదనట్టుగా అనేక గణాంకాలు పరిశీలిస్తే నిరూపణ అవుతుంది. నాడు మహనీయులు మహాత్మా జ్యోతిరావు ఫూలే, అంబేద్కర్ చెప్పినట్టుగానే బ్రిటిష్ పాలకులు భారతదేశాన్ని వీడి భారతీయులు పాలించుకున్నంత మాత్రాన విప్లవాత్మకమైన మార్పులు రావాని ముందుగానే చెప్పారు. అదే నేడు నిరూపణ అవుతున్నది. కానీ రాజ్యాధికారంలో కుల, మతాలకతీతంగా అన్ని సామాజిక వర్గాలకు సమానత్వం ఉన్నప్పుడే సామాజిక న్యాయం అమలవుతాదని ఫూలే, అంబేద్కర్ మహనీయులు ఆనాడే జోస్యం చెప్పారు. బ్రిటిష్ పాలకులను తరిమివేసి భారతదేశంలో ఉన్న 10% అగ్రవర్ణాలు కేంద్ర, రాష్ట్ర కార్య శాసన న్యాయ నిర్వహణ వ్యవస్థలో అత్యధిక సింహ భాగం ఉండటం మూలంగా పరిపాలన అంగాల్లో సామాజిక న్యాయం లోపించడం మూలంగా భారత దేశంలో సామాజిక న్యాయం లోపించి, దేశఆర్థిక వ్యవస్థ బలహీన పడినట్లుగా నిరూపణ అవుతున్నది. అనేక గణాంకాలు చెప్తున్నట్టుగా భారత దేశంలో 90% సంపద అగ్రవర్ణాల చేతిలో ఉంటే, 10% సంపద అణగారిన వర్గాల చేతుల్లో ఉన్నట్లుగా నిరూపణ అవుతున్నది. అలాంటప్పుడు భారతదేశ ఆర్థిక వ్యవస్థ అమెరికా, చైనా, రష్యాలని వెనక్కి నెట్టేలా ఏ విధంగా నిర్మాణం అవుతాది? గణతంత్ర దేశం కదా మరి గణతంత్రం అనగా ఏంటి? దేశ పరిపాలన,

### గౌడ సంఘం ఆధ్వర్యంలో కుమార్ గౌడ్ కు సన్మానం



**ములుగు జిల్లా జూలై 11**

గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నుకో కాబడిన కాంగ్రెస్ పార్టీ ములుగు మండల అధ్యక్షుడుగా నియామకమైన ఇంచర్ల గ్రామ సర్పంచ్ ముశ్నిపెల్లి కుమార్ గౌడ్ ని శనివారం జంగాలపల్లి గ్రామంలో జిల్లా గౌడ సంఘం నాయకులు మునినిపెల్లి శ్రీనివాస్,జనగం శ్రీనివాస్, దూలం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ చిత్తశుద్ధితో అంకితభావంతో ప్రజాసేవ చేస్తూ గ్రామ సర్పంచ్ గా భారీ మెజారిటీతో గెలుపొందడమే కాకుండా,ఇటీవల కాంగ్రెస్ పార్టీ ములుగు మండల అధ్యక్షుడుగా నియామకం కావడం,ఇదివరకే సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షులుగా ఉండడం ఉండడం మాకు గర్వకారణం అని అన్నారు. కుమార్ గౌడ్ మాట్లాడుతూ మీ అందరి సహాయ సహకారాలతోనే నేను ఈ స్థాయికి రాగలిగానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొడిగే బిక్షపతి గౌడ్,నాగపురి హరి గౌడ్,మునిగాల రవి గౌడ్, దేశిని రమేష్ గౌడ్,భీమగాని ఆనంద్ గౌడ్,రావుల జంపయ్య గౌడ్,బొడిగె కృష్ణ గౌడ్,బోడిగే శ్యామ్ గౌడ్,వేముల వేణు గౌడ్, గోపగాని కుమార్ గౌడ్,రవి గౌడ్, భీమగాని బిక్షపతి గౌడ్,వీరన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


### ఘనంగా నిజాంపేట్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు మురళి జన్మదిన వేడుకలు



**నిజాంపేట్ జులై 11**

నిజాంపేట్ డివిజన్ (273) కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోటపాటి మురళి జన్మదిన వేడుకలు శనివారం బాచుపల్లి రేణుక ఎల్లమ్మ ఆలయ ప్రాంగణంలో ఘనంగా జరిగాయి. మొదట కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి కొలను హనుమంతరెడ్డి మురళి తో కేక్ కట్ చేపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి నిజాంపేట్ సర్కిల్ కాంగ్రెస్ అధ్యక్షులు కొలను రాజశేఖర్ రెడ్డి, బాచుపల్లి, బండారి లేఔట్, ప్రగతినగర్ కాంగ్రెస్ అధ్యక్షులు కొలను జీవన్ రెడ్డి,వరగాని వాసు, బొమ్ము వెంకటేశ్వర రెడ్డి, నిజాంపేట్ డివిజన్ మహిళా అధ్యక్షురాలు కడియాల ఇందిర,కొలను బాల్ రెడ్డి గూడూరి మురళి, ఏరోళ్ల విష్ణు,భాస్కర్ రెడ్డి, మహేష్, ప్రశాంత్ రెడ్డి, ఆదిరెడ్డి, నాగేశ్వర్ రావు,రాజు, శ్రీనివాస్ రావు, మహేందర్ రెడ్డి మరియు మురళి అభిమానులు బంధు మిత్రులు విచ్చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

### సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**ములుగు జిల్లా జూలై 11**

జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ములుగు మండలం బాధిత కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన చెక్కులను శనివారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బానోత్ రవిచంద్ర మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదుకుంటున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా,మున్సిపాలిటీ కౌన్సిలర్ కేశెట్టి నవీన్,మాజీ ఎంపీటీసీ మావురపు తిరుపతి రెడ్డి,బండారుపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు నెల్లుట్ల రాజన్న,బండారుపల్లి మాజీ సర్పంచ్ కెక్కెర్ల అశోక్ గౌడ్,పొట్లాపూర్ మాజీ సర్పంచ్ అంకిరెడ్డి,నాయకులు విజయ్ యాదవ్,యూత్ నాయకులు ప్రభు,సందీప్,కిశోర్,తదితరులు పాల్గొన్నారు.

### నూతన ఎస్సైగా బాధ్యత స్వీకరణ

**ములుగు జిల్లా జూలై 11**



ములుగు పోలీస్ స్టేషన్ నూతన ఎస్సై గా శనివారం ఎస్.వెంకటేష్ బాధ్యతలు స్వీకరించారు. 2020 ఎస్సై బ్యాచ్ కు చెందిన ఆయన పెద్దపెల్లి జిల్లా కాల్వశ్రీ రాంపూర్ నుంచి బదిలీపై ములుగు కు వచ్చారు. యు.ఉపేందర్ ఇటీవల బదిలీతో ఖాళీ అయిన పోస్టులో ఎస్సైగా వెంకటేష్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచబడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు పోలీస్ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.



# నేను అలా మాట్లాడకుండా ఉండాల్సింది ..

**నటి మృణాల్ ఠాకూర్**

బాలీవుడ్ నటి మృణాల్ ఠాకూర్ గతంలో ఒక ఇంటర్వ్యూలో నటి బిపాసా బసుపై చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో తీవ్ర విమర్శలకు దారితీసింది. ఈ విషయంపై మృణాల్ తాజాగా స్పందిస్తూ ఇన్‌స్టాగ్రామ్ స్టోరీ ద్వారా క్షమాపణలు తెలిపారు. వైరల్ అవుతున్న వీడియోలో, మృణాల్ తాను బిపాసా కంటే అందంగా ఉంటానని, ఆమె "కండలు తిరిగిన పురుషుడిలా" కనిపిస్తారని పేర్కొనడం చర్చనీయాంశమైంది. దీనిపై పలువురు నెటిజన్లు, బాలీవుడ్ ప్రముఖులు ఆమె వ్యాఖ్యలను బాడీ షేమింగ్‌గా అభివర్ణిస్తూ తీవ్రంగా విమర్శించారు. ఈ నేపథ్యంలో స్పందించిన మృణాల్, "అది నేను 19 ఏళ్ల వయసులో సరదాగా మాట్లాడిన వీడియో. ఆ సమయంలో నా మాటల వల్ల ఎవరికైనా నష్టం జరుగుతుందన్న భావన నాకుండేది కాదు. నేను ఎవరినీ అవమానించాలనే ఉద్దేశంతో మాట్లాడలేదు. ఇప్పుడు ఆ వ్యాఖ్యలపై తీవ్రంగా విచారిస్తున్నాను. శరీర సౌందర్యం అంటే ఏమిటో ఇప్పుడు నాకు బాగా అర్థమవుతోంది," అంటూ భావోద్వేగపూరితంగా పేర్కొన్నారు. ఇక బిపాసా బసు కూడా ఈ వివాదంపై పరోక్షంగా స్పందిస్తూ, "మహిళలంతా శారీరకంగా బలంగా ఉండాలి. మగాళ్లా కనిపించకూడదనే పాత ఆలోచనల నుంచి బయటపడాల్సిన అవసరం ఉంది" అంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ పోస్ట్ పెట్టారు



# ఏంటీ బ్యూటీ డల్‌గా ఉన్నావు..

ఆలోచనలో పడిపోయిన భాగ్యశ్రీ బొర్సే!

అందాల ముద్దుగుమ్మ భాగ్య శ్రీ బొర్సే గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ అమ్మడు చిత్ర పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చి చాలా తక్కువ సమయమే అయినప్పటికీ యూత్‌లో మాత్రం మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. ఈ మధ్య ఎవరినోట విన్నా ఈ అమ్మడు పేరే వినిపిస్తుంది. అంతలా తన అందంతో అందరినీ మాయ చేసింది ఈ బ్యూటీ. భాగ్య శ్రీ బొర్సే మాస్ మహారాజ్ రవితేజ సరసన మిస్టర్ బచ్చన్ మూవీలో నటించి మంచి ఫేమ్ సంపాదించుకుంది. ఈ మూవీలో ఈ అమ్మడు నటన, గ్లామర్‌కు ప్రతి ఒక్కరూ ఫిదా అయిపోయారు. దీంతో ఆ మూవీ రిలీజైనప్పటి నుంచి ఈ బ్యూటీ యూత్ లేటెస్ట్ క్రష్ అయిపోయింది. ఇక మూవీ విడుదలై అభిమానులను నిరాశ పరిచినప్పటికీ ఈ అమ్మడుకు మాత్రం విపరీతమైన క్రేజ్ వచ్చింది. దీంతో ఈ బ్యూటీ వరసగా ఆఫర్స్ అందుకుంటూ దూసుకెళ్తున్నట్లు టాక్ వినిపిస్తుంది. ఇక ఈ మధ్య విజయ్ దేవరకొండ సరసన, కింగ్ డమ్ మూవీలో కనిపించి మెప్పించింది. కానీ ఈ మూవీలో ఈ బ్యూటీరోల్ అంతగా లేకపోవడంతో ఈఅమ్మడుకు ఇది అంతగా కలిసిరాలేదనే చెప్పాలి.

# రాగ రంజిత ప్రస్థానం అసమాన గాన వైభవం



భారతీయ చలనచిత్ర సంగీత గగనాన ఆరు దశాబ్దాల పాటు తన అమోఘ, అద్భుత గాన మాధుర్యంతో అఖండ సామ్రాజ్యాన్ని ఏలిన స్వర సామ్రాజ్ఞి, గానకోకిల శిష్టా శ్రీరామమూర్తి జానకి జీవితం, ఆమె సాధించిన అపురూప విజయాల ప్రస్థానం భారతీయ సంస్కృతిలోనే ఒక సువర్ణాధ్యాయం. పాటను కేవలం శబ్ద తరంగాలుగా కాకుండా, హృదయ స్పందనగా మార్చి కోట్లాది మంది శ్రోతలను మంత్రముగ్ధులను చేసిన అసమాన ప్రతిభాశాలి ఆమె. శాస్త్రీయ సంగీతంలో పద్ధతి ప్రకారం సాంప్రదాయ శిక్షణ తీసుకోకపోయినప్పటికీ, కేవలం ప్రకృతి ప్రసాదించిన సహజ సిద్ధమైన గాత్ర మాధుర్యం, నిరంతర సాధన, ఏకాగ్రత, పట్టుదలతో ఆమె సాధించిన శిఖర సమాన విజయాలు రాబోవు తరాలకు సైతం ఒక గొప్ప మార్గదర్శకం. ప్రతి రాగానికి ఆత్మను, ప్రతి పదానికి సజీవ భావాన్ని జోడించి ఆలపించడం ఆమెకు మాత్రమే సాధ్యమైన అరుదైన కళ. అందుకే ఆమెను అభిమానులు, సంగీత విమర్శకులు కేవలం ఒక నేపథ్య గాయనిగా మాత్రమే కాకుండా, దక్షిణ భారత కోకిలగా, గాన సరస్వతిగా, భావగాయనిగా గుండెల్లో పెట్టుకొని పూజిస్తారు. 1938 ఏప్రిల్ 23వ తేదీన ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లా రేపల్లె తాలూకా పల్లపట్ల గ్రామంలో ఒక సాంప్రదాయ కుటుంబంలో జన్మించిన జానకి, చిన్ననాటి నుంచే నాద బ్రహ్మ ఉపాసన వైపు ఆకర్షితులయ్యారు. చుట్టూ వినిపించే ప్రతి ధ్వనిని గమనిస్తూ, పక్షుల కూతలను, ప్రకృతి నాదాలను అనుకరిస్తూ సంగీతంపై అసాధారణమైన మక్కువ పెంచుకున్నారు. ఆమెలోని ప్రతిభను గుర్తించిన కుటుంబ సభ్యులు, ముఖ్యంగా ఆమె మేనమామ డాక్టర్ చంద్రశేఖర్ ఆమెను ఎంతగానో ప్రోత్సహించి చెన్నై చేర్చడంతో భారతీయ సినీ సంగీత చరిత్రలో ఒక సరికొత్త అధ్యయనానికి నాంది పడింది. మహానగరం చెన్నైలో అడుగుపెట్టిన తర్వాత ఆమె ప్రతిభను గుర్తించిన ప్రముఖ నిర్మాణ సంస్థ ఏవీఎమ్ స్టూడియోస్ వారు ఆమెకు గొప్ప అవకాశాన్ని కల్పించారు. 1957లో విడుదలైన 'విధియిన్ విలయట్టు' అనే తమిళ చిత్రం ద్వారా నేపథ్య గాయనిగా చలనచిత్ర రంగానికి పరిచయమైన జానకి, అదే సంవత్సరంలో 'ఎమ్మెల్యే' చిత్రంలోని 'నీ ఐదో అంతస్తుల మేడ' అనే అద్భుతమైన గీతంతో తెలుగు శ్రోతలను పలకరించారు. ఆనాటి నుంచి మొదలైన ఆమె విజయయాత్ర ఎక్కడా ఆగకుండా, అలసట లేకుండా సుదీర్ఘ కాలం పాటు కొనసాగింది. కేవలం తెలుగు, తమిళ భాషలకే పరిమితం కాకుండా కన్నడ, మలయాళం, హిందీ, ఒడియా, బెంగాలీ, మరాఠీ, గుజరాతీ, తుళు, కొంకణి, పంజాబీ, సింహళ, సంస్కృతం ఇలా దాదాపు ఇరవైకి పైగా భారతీయ భాషల్లో సుమారు 48 వేలకు పైగా గీతాలను ఆలపించి అత్యధిక పాటలు పాడిన గాయనీమణుల్లో అగ్రగణ్యురాలిగా నిలిచారు. ముఖ్యంగా కన్నడ చిత్రసీమలో ఆమె పాడిన వేలాది పాటలు ఎంతటి ప్రజాదరణ పొందాయంటే, అక్కడి శ్రోతలు ఆమెను తమ సొంత కన్నడ కన్నబిడ్డగానే భావించి ఆరాధిస్తారు. మలయాళంలోనూ ఆమె ఉచ్చారణ, శబ్ద సౌందర్యం ఎంత స్పష్టంగా ఉండేదంటే, కేరళ ప్రజలు ఆమెను తమ రాష్ట్రానికి చెందిన గాయనిగానే మనస్ఫూర్తిగా స్వీకరించారు. భాష ఏదైనా, భావం ఒక్కటే అని నమ్మిన జానకి, తాను పాడే ప్రతి అక్షరం వెనుక ఉన్న అంతరార్థాన్ని, ఆయా ప్రాంతాల సంస్కృతిని, ఉచ్చారణా పద్ధతులను క్షుణ్ణంగా అధ్యయనం చేసి, ఆ తర్వాతే మైకు ముందుకు వచ్చి ప్రాణం పోసేవారు. తెలుగు సినీ సంగీత స్వర్ణయుగంలో ఘంటసాల వెంకటేశ్వరరావు, పి.బి. శ్రీనివాస్ వంటి దిగ్గజాలతో ప్రారంభమైన ఆమె ప్రయాణం, ఆ తర్వాత తరంలో గానగంధర్వుడు ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యంతో కలిసి ఒక అద్భుతమైన నూతన శకాన్ని సృష్టించింది. బాలసుబ్రహ్మణ్యం, ఎస్. జానకిల స్వర సమ్మేళనంలో వెలువడిన వేలాది యుగళ గీతాలు దక్షిణ భారత చలనచిత్ర రంగాన్ని కొన్ని దశాబ్దాల పాటు శాసించాయి. వీరిద్దరి గొంతుల్లోని కెమిస్ట్రీ, పరస్పర అవగాహన, శృతి లయల అనుసంధానం శ్రోతలకు స్వర్గానందాన్ని కలిగించేవి. శృంగార గీతాలైనా, విరహ గీతాలైనా, సరదా పాటలైనా వీరిద్దరు పోటీ పడి పాడుతుంటే థియేటర్లు మార్మోగిపోయేవి. అలాగే సంగీత దర్శకుల విషయానికి వస్తే, మాస్ట్రో ఇళయరాజాతో ఆమెకు ఉన్న అనుబంధం అపురూపమైనది. ఇళయరాజా సృష్టించిన సంక్లిష్టమైన, శాస్త్రీయ రాగాల ఆధారిత స్వరకల్పనలను జానకి అత్యంత సునాయాసంగా, తనదైన శైలిలో అలంకరించి అమరత్వాన్ని ప్రసాదించారు. కె.వి. మహదేవన్, చక్రవర్తి, రాజన్-నాగేంద్ర, ఎం.ఎస్. విశ్వనాథన్, రమేష్ నాయుడు, సత్యం, హంసలేఖ నుంచి నేటి తరం దిగ్గజం ఎ.ఆర్. రెహమాన్ వరకు ఎందరో మహానుభావుల దర్శకత్వంలో ఆమె అసమానమైన గీతాలను పాడారు. సంగీత దర్శకుడు ఎవరైనా, వారు అనుకున్న భావాన్ని వంద శాతం తెరపైకి తీసుకురావడంలో జానకి ఎల్లప్పుడూ ప్రథమ స్థానంలో ఉండేవారు. ఎస్. జానకి గాన శైలిలోని అత్యంత విలక్షణమైన, అపురూపమైన వైశిష్ట్యం ఆమెకు ఉన్న స్వర వైవిధ్యం లేదా గాత్ర అనుకరణ నైపుణ్యం. ఒకే రోజు రికార్డింగ్లో ఉదయం పూట ఎనిమిదేండ్ల చిన్నారి గొంతుతో అత్యంత అమాయకంగా, ముద్దుముద్దుగా పాడగలిగే ఆమె, మధ్యాహ్నానికి ఎనభై ఏండ్ల వృద్ధురాలి గొంతులోని వణుకును, ఆ గంభీరతను అంతే సహజంగా అనుకరించగలిగేవారు. పాత్ర వయస్సు, ఆ పాత్ర ప్రదర్శించే హావభావాలు, సన్నివేశంలోని తీవ్రతను పూర్తిగా ఆకలింపు చేసుకొని తన గాత్రాన్ని దానికి అనుగుణంగా మలచుకోవడం ఆమెకు వెన్నతో పెట్టిన విద్య. ఆమె పాడుతుంటే కేవలం సంగీతం మాత్రమే వినిపించదు, ఆ పాత్ర నటన, ఆ కళ్లలోని భావాలు, మనసులోని ఆవేదన లేదా ఆనందం శ్రోత కండ్ల ముందు సజీవంగా కదలాడుతాయి. 'పదహారేళ్ల వయసు' చిత్రంలో వయసు రాని పల్లెటూరి పిల్ల అమాయకత్వాన్ని, 'శంకరాభరణం' చిత్రంలో శాస్త్రీయ సంగీత పునాదులున్న నర్తకి అంతర్మథనాన్ని, 'స్వాతిముత్యం' చిత్రంలో అమాయకుడైన భర్తను ఆదరించే ఇల్లాలు ఆవేదనను ఆమె తన గాత్రం ద్వారానే అద్భుతంగా ఆవిష్కరించారు. జానపదాల్లోని నాటుదనం, పాశ్చాత్య సంగీతంలోని వేగం, శాస్త్రీయ సంగీతంలోని గంభీరత ఇలా ఏ ప్రక్రియ తీసుకున్నా అందులో జానకి ముద్ర స్పష్టంగా కనిపిస్తుంది. ఆమె అసాధారణ ప్రతిభకు గుర్తింపుగా జాతీయ స్థాయిలో నాలుగు సార్లు ఉత్తమ నేపథ్య గాయనిగా జాతీయ చలనచిత్ర పురస్కారాలు లభించాయి. 1977లో తమిళ చిత్రం '16 వయదినిలే', 1981లో మలయాళ చిత్రం 'ఒప్పోల్', 1984లో తెలుగు చలనచిత్రం 'సితార' (వెన్నెల్లో గోదారి అందం పాట), 1992లో మలయాళ చిత్రం 'మళయున్ను మున్పే' చిత్రాలకు గాను ఆమె ఈ అత్యున్నత పురస్కారాలను అందుకున్నారు. వీటితో పాటు వివిధ రాష్ట్ర ప్రభుత్వాల నుంచి దాదాపు 30కు పైగా రాష్ట్ర స్థాయి అవార్డులను సొంతం చేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి ప్రతిష్టాత్మక నంది పురస్కారాలను, తమిళనాడు, కేరళ, కర్ణాటక ప్రభుత్వాల నుంచి అనేక పర్యాయాలు ఉత్తమ గాయని అవార్డులను అందుకుని రికార్డు సృష్టించారు. అయితే, 2013వ సంవత్సరంలో భారత ప్రభుత్వం ఆమెకు ప్రకటించిన పద్మభూషణ్ పురస్కారాన్ని ఆమె అత్యంత మర్యాదపూర్వకంగా, అంతే దృఢంగా తిరస్కరించడం సంచలనం సృష్టించింది. దక్షిణ భారత కళాకారుల ప్రతిభకు కేంద్ర ప్రభుత్వం సరైన సమయంలో తగిన గుర్తింపు ఇవ్వడం లేదని, దశాబ్దాల సేవ తర్వాత అత్యంత ఆలస్యంగా ఇటువంటి పురస్కారాలను ప్రకటించడం సమంజసం కాదని పేర్కొంటూ ఆమె ఆ అవార్డును నిరాకరించారు. ఈ నిర్ణయం ద్వారా ఒక కళాకారిణిగా తనకున్న ఆత్మగౌరవాన్ని, తోటి దక్షిణ భారత కళాకారుల పట్ల తనకున్న సంఘీభావాన్ని చాటిచెప్పి అందరి ప్రశంసలు అందుకున్నారు. అత్యున్నత శిఖరాలను అధిరోహించినప్పటికీ, వ్యక్తిగత జీవితంలో ఎస్. జానకి ఎంతో సరళంగా, నిరాడంబరంగా ఉండేవారు. ప్రచార ఆర్భాటాలకు, కీర్తి కండూతికి ఆమె ఎల్లప్పుడూ దూరంగా గడిపారు. తెల్లటి కాటన్ చీర, ముఖాన పెద్ద బొట్టు, పెదవులపై సదా నిలిచే మందహాసంతో ఒక సాధారణ గృహిణిలా కనిపించే ఆమె, మైకు ముందుకు వస్తే మాత్రం అసాధారణ శక్తి స్వరూపిణిలా మారిపోయేవారు. తన సంగీత ప్రస్థానంలో ఎందరో కొత్త గాయనీ గాయకులను ప్రోత్సహించి, వారికి అమూల్యమైన సలహాలను అందించారు. 2016 అక్టోబర్‌లో మైసూర్ వేదికగా జరిగిన ఒక చలనచిత్ర ఉత్సవంలో ఇకపై తాను చలనచిత్ర గీతాలను పాడబోనని, తన సుదీర్ఘ గాన ప్రస్థానానికి విరమణ ప్రకటిస్తున్నానని అధికారికంగా వెల్లడించారు. తాను పాడుతున్నంత కాలం అత్యున్నత స్థాయిలో పాడానని, వయసు పైబడుతున్న తరుణంలో తన స్వర నాణ్యత తగ్గకముందే గౌరవప్రదంగా విరమించుకోవడం మంచిదనే ఉన్నతమైన ఆలోచనతో ఆమె ఆ నిర్ణయం తీసుకున్నారు.